

# అడల్ట్స్ ఓన్లీ!

## మనసు గదిలో...!

-మన్నె సత్యనారాయణ

ఆకాశానికీ భూమికీ మధ్యనున్న సంబంధం డబ్బుతోనేనని చంద్రయ్య అభిప్రాయం.

''తల్లికీ బిడ్డకూ, అన్నకూ చెల్లికీ మధ్య కూడా రూపాయి పైసల్తోకాక ఇంకేం అనుబంధం వుంటది? స్నేహం సైతం డబ్బు చుట్టూనే తిరుగుద్ది. అయితే, ఇద్దరు స్త్రీ, పురుషుల మధ్య స్నేహంలో మాత్రం 'ఇంకా ఏదో వుంటది. కాని, దాన్ని కూడా చివరకు డబ్బే నడుపుతుందిరా పోలయ్యా!'' అన్నాడు చంద్రయ్య తన స్నేహితుడితో.

''అంతేనంటావా!'' అన్నాడు పోలయ్య నోరు తెరుచుకుని.

అయితే, అందరి పురుషుల్లోనూ వుండే ఓ 'సుగుణం' మాత్రం చంద్రయ్యలోనూ వుంది-పరస్త్రీ వ్యామోహం! ధనవంతుడిలోనూ, బీదవాడిలోనూ మంచివానిలోనూ చెడ్డవానిలోనూ-పురుషులందర్లోనూ సాధారణంగా వుండే బలహీనత!

''దాన్దేంవుంది! అది పురుష లక్షణం. అసలు తిరగాపోతే మగాడేంది!'' అన్నాడు చంద్రయ్య.

''కాదామరి!'' ఊతం పలికాడు పోలయ్య.

''ఈ విషయంలో మా నాన్న ఏమంత మొనగాడు కాదు. మగాడంటే మా తాతగారే! అణా ఖర్చులేకుండా అయిదు గుర్ని వుంచుకున్నాడు'' అన్నాడు గొప్పగా.

''అవునవును. నేనెరగనా!''

''ఈ చిల్లర మల్లర తిరుగుళ్ళతో విసుగొస్తోందిరా పోలయ్యా. పర్మనెంటుగా ఒకర్తెనుంచుకుంటే బావుంటుందనుకుంటన్నా..నాగమణి కూతురు కళావతి..బావుండదంటావా?''

''భేషుగ్గా వుంటది! భోగం దాని పొందుకన్నా భోగం లేదంటారు! మాటాడమంటావా?'' అన్నాడు పోలయ్య పళ్ళికిలిస్తూ

''మళ్ళీ నీవెందుకూ మాటాడ్డం! నాకు చేతకాదేంటి? నేనే మాటాడతాలే'' అన్నాడు.

పోలయ్య మాటాడితే, ఎక్కువ డబ్బుకు మాటాడతాడేమోనని చంద్రయ్య భయం. వాళ్ళకేం ఇవ్వాలో తాను నిర్ణయించుకున్నాకా, ఒకనాడు కళావతి ఇంటికెళ్ళాడు. ఇంట్లోకి వస్తున్న చంద్రయ్యను చూసి, ఆమె తల్లి నాగమణి ముందు ఆశ్చర్యపడి, తర్వాత కంగారుపడి అతనికి అతిథి మర్యాదలు చేసింది.

''ఎన్నాళ్ళకెన్నాళ్ళకు! ఎప్పుడూ రారు మా ఇళ్ళకు! ఇప్పటికి దయ కలిగింది కావోలు!'' అంది. కుశల ప్రశ్నలు వేసింది. మాట్లాడుతూనే పైట సవరించుకుంది పలుమార్లు. జడ ముందుకూ వెనక్కూ వేసుకుంది రెండు మూడు సార్లు. వయ్యారంగా నిలబడింది. కదిలింది. అతన్ని కదిలించింది! చంద్రయ్యకూడా ఏదో ముక్తసరిగా కుశల ప్రశ్నలడిగాడు. తర్వాత అసలు విషయానికొచ్చాడు.

''నీతో చాలా రోజుల్నుంచి మాటాడుదావనుకుంటున్నాను'' అన్నాడు నసుగుతూనే. తన గురించే అంటున్నాడని పొరబడింది. కూతురి వైపు అతన్ని మళ్ళించాలనుకుంది.

''అదెంత భాగ్యం కాదు. అయితే నాక్కొంచెం వయస్సు పైబడ్డది. మీరేవో పాతికా ముప్పైలో వున్నారు. మీరు..'' అని సందేహిస్తున్నట్లుగా ఏదో అనబోయింది. ఇంతలో అతనే అన్నాడు.


''నీవు పొగిడితే పొంగిపోను. నా వయస్సు పాతికని నీవన్నంత మాత్రాన తగ్గిపోయి యువకుడ్నై పోను. నాకు నలభై అయిదు. నే వచ్చింది నీకోసం కాదు. మీ అమ్మాయి కోసం'' అన్నాడు దాపరికం లేకుండా.

''దాని కోసమే అయివుంటుందనుకున్నా లెండి. అది మీకు నచ్చిందా?'' అంది.

''నచ్చకపోతే ఎందుకొస్తాను! ఇప్పుడెవరితోనైనా వుందా?''



''షావుకారు సుబ్బారావుగారు కన్నె రికం చేశారు-ఏం కన్నెరికాలో! ఇదివరకటిలా మేళతాళాలతో వేడుగ్గా కాదు. ఇప్పుడంతా రాస్యంగానే!-సంవత్సరమూ అయ్యాకా, ఆయనా రావడం మానుకున్నాడు. ఆ తర్వాత ఎప్పుడైనా మీలాంటోరు! ఇప్పుడెవరికిందా లేదు...దానివరసే వేరు..తాపత్రయం లేదు. ఈ రాత్రికి మీరొస్తారా?''




''ఈ రాత్రి కోసమని కాదు. ఉంచుకుందామని''

''అబ్బో! మీ దయవుంటే ఇంకేం కావాలి! మీ ఇష్టమే!''

''మాట కలుపు. ఏం ఇమ్మంటావు నెలకి?''

''మీతో మాటలా! మీకు తోచినంత, మీరిచ్చినంత!''

''అలా నాకిష్టం వుండదు. ఖచ్చితంగా చెప్పు. మోమాటం వద్దు''

''మీమీద లేకుండా చూసుకుంటున్నారు. మామీదే పెడతన్నారు. చెప్పక తప్పక పోతే అనక తీరద్దా! రెండొందలివ్వండి నెలకి''

''రెండొందలివ్వను వందిస్తాను''అన్నాడు ఖచ్చితంగా-అతని 'లెక్క' ప్రకారం!

''మరీ చిన్నగా మాటాడుతున్నారు. దాని తిండికైనా చాలాలి కదాండి?''

''నెలలో ముప్పైరోజులూ నేవస్తానా! నే రానప్పుడు మీ ఇష్టం. అందువల్ల నాలుగు డబ్బులు రాకపోవుకదా! అదీ ఇదీ సరిపోదేంటి?''

ప్రక్క గదిలో వుండి వింటోంది కళావతి. అతను ఆఖర్న అన్న మాటలు విని బైటకొచ్చింది.

''చూడండి, సానిది కూడా ఆడదే! ఆడదానికి నీతుండాలి. డబ్బు కోసమో, మరో దానికో కక్కుర్తిపడి బెట్టుకున్నోడ్ని కాదని ఇంకో మగాడితో తిరగడం నా మనస్సుకు నీతి కాదు..''

''అబ్బో. నీతి కవుర్లు చెబుతోంది!''అనుకున్నాడు.

''మగోడన్నాక కొంచమైనా పౌరుషముండాలి. పోషించే భారం తగ్గుద్దని బెట్టుకున్న దాన్నే, కట్టుకున్నదాన్నో మరోడితో వెళ్ళమనడం మగ లక్షణం కాదు..''

ఈ మాటల్తో చంద్రయ్యకు నషాళం అంటింది!

''నేను వెలయాలినే కాని ఆడామగా మధ్య వున్నది వెలమాత్రమేనా చెప్పండి? మా ఇద్దరికీ బతకడానికి చాలదని మా అమ్మ అడిగింది. ఇష్టమైతే ఇవ్వండి''అంది.

చంద్రయ్యకు రిమ్మ తిరిగింది! తన రూపాయి పైసల లెక్కల్లో ఎక్కడో వెలితి వున్నట్లుగా మొదటిసారిగా తోచిందతనికి. 'మనిషికి-మనిషికీ, స్త్రీకి-పురుషునికీ మధ్య రూపాయికి మించిన అనుబంధమేదో వుందని అంటుందేంటీ ఆడది? వుందా? పైగా ఈ మాటలంటున్నది మగవాలి కాదు, ఓ వెలయాలి!'అనుకున్నాడు. ఖిన్నుడై కించిత్తేపు మాట్లాడలేకపోయాడు.

తేరుకుని అన్నాడు ''సరే నాగమణీ. నీవన్న రెండొందలూ కాదు. నేనన్న వందా కాదు. నూటయాభై ఇస్తాను. తర్వాత మాత్రం పండక్కి పది, పబ్బానికి యాభై ఇమ్మని అడక్కూడదు. అడిగినా నేనివ్వను''భోగం వాళ్ళలా అడుగుతారని విన్న మాటలు గుర్తుకొచ్చి అన్నాడు.

కళావతి నవ్వింది. మళ్ళీ నవ్వింది. తెరలు తెరలుగా నవ్వింది. గలగలా నవ్వింది. నవ్వుతూనే అంది-''మీదేం వంశమండీ? లుబ్ధావధాన్లు గారి వంశమా? మనుషుల్ని ప్రేమించడం మానేసి డబ్బును మాత్రమే ప్రేమిస్తే, మీరు కోరుకునే సుఖం నా దగ్గరే కాదు, మరెక్కడా దొరకదు. భయం వద్దులెండి. ఎప్పుడూ ఏమీ అడగను. మీ జేబు నిండుగా వుంటే, మీరు బావున్నారు గదా అని సంతోషిస్తాను. జేబులో మాత్రం చెయ్యి పెట్టను. అలా చెయ్యమని మా అమ్మ కూడా నేర్పలేదు.''

నాగమణి టిఫిను తెచ్చి అతని ముందు పెట్టింది. తినడానికి సంశయిస్తున్నాడు.

''ఏవిటీ సంశయం? మీరు తిన్నదానికేవీ డబ్బు అడగం లెండి తినండి''అంది కళావతి. 'చాలా గడుగ్గాయిలా వుంది. మాటకు దొరకడం లేదు. మాట్లాడ నివ్వడం లేదు'అనుకున్నాడు.

''బలే దానివే! అదేం కాదు''అన్నాడు.

''మరేంటి సంశయం? భోగం వాళ్ళింటి తిండి తింటే మైలపడిపోతామని భయపడుతున్నారా? మన శరీరాల్లో అణువణువూ-మనసనేది వుంటే మనసులూ-ఏకమైపోయే సాంగత్యం మనది! అక్కడ మైలనేది వుంటుందా? అక్కడలేని మైల మేం వండిన తిండిలో మాత్రమెందుకుంటది! తినండి''అని ఓ స్వీటు ముక్క తీసి అతనికిచ్చింది.

అతని మనసు తెల తెల్లబోయింది! ఏదో భోగంది కదా, డబ్బిచ్చి తనిష్టం వచ్చినట్లు ఆడించచ్చుననుకున్నాడు. ఆడుతుందా, లేకపోతే తననే ఆడిస్తుందా, అనుకున్నాడు. 'రాత్రికి వస్తా''నని చెప్పి వెళ్ళాడు.

ఆ రాత్రి ముస్తాబై సెంటు పులుపుకుని వచ్చాడు. కళావతికి పాతికేళ్ళుంటాయి. ప్రబంధ కన్యలాంటి అందం కాదు కాని, మంచి రూపూ, అంగసౌష్టవం గలది. అందంగా అలంకరించుకుంది.

''ఇక్కడున్న కాస్సేపూ డబ్బు ఆలోచన్లు మానెయ్యండి. నన్ను చూడండి. నా శరీర సౌందర్యాన్ని చూడండి. మీరు సుఖం కోసం గదా ఇక్కడికొచ్చారు! నన్ను డబ్బు పెట్టి కొనుక్కున్నాననే భావం రానీకండి. అది వస్తే మీకు పూర్తి సుఖం దొరకదు. నేను ఆడదాన్ని-మంచం మీద కొచ్చాకా భార్య అయినా, స్నేహితురాలైనా, సానిదైనా మగవాడు కోరుకునే సుఖమొక్కటే! మీరిచ్చిన డబ్బుకు సరిపెట్టను. మనసనేది లేకపోతే ప్రేమ వుండదు. ప్రేమలేని శృంగారం ఆనందాన్నివ్వదు. మనస్ఫూర్తిగానే-మీరందుకో గలిగితే మనస్సిచ్చే-మీకు శృంగార సుఖాన్నిస్తాను''అని ఆప్యాయంగా, ఆత్మీయతతో అతన్ని ఆలింగనం చేసుకుంది. అతనెన్నడూ ఎరుగని రీతిలో లైంగికానుభవాన్ని కలిగించింది. శృంగార-కళావతియై, రతి-కళాభావనలతో రంజింపచేసింది!

ఇటువంటి మధురమైన శృంగారానుభవాన్ని తానెన్నడూ ఎరుగడు!

ప్రతినెలా సరిగ్గా ఒకటవ తేదీన గుమాస్తా వెళ్ళి కళావతి తల్లికి నూట యాభై రూపాయలిస్తాడు. ''ఒక్క రోజు కూడా ఆలస్యం చేయకు. వాళ్ళకేవో అవసరాలుంటాయి. కాని ఒక్క రూపాయి కూడా ఎక్కువివ్వకు-వాళ్ళడిగినా సరే''అని గుమాస్తాకు

---

**A జోక్స్**

**ఒరిజినల్స్!**

''నువ్వు ఇంటర్వ్యూ చేసిన అమ్మాయి నిన్ను పేపర్ వెయిట్‌తో కొట్టిందటగా? ఏం అడిగావేంటి?'' అడిగాడు నాగేంద్ర, రాజేంద్రని.

''ఆ అమ్మాయి ఇచ్చిన సర్టిఫికెట్లను అందుకుని జారిన ఆమె పైట చాటు అందాన్ని చూస్తూ 'ఒరిజినల్సేనా?' అని అడిగానంతే'' చెప్పాడు రాజేంద్ర.

**ఫిలిం**

శోభనం నాటి రాత్రి పట్నవాసపు భర్త, తన పల్లెటూరి భార్యతో ''ఎప్పుడైనా బ్లూ ఫిలిం చూశావా?'' అని అడిగాడు.

''చూడ్డం ఏంటి? ఏకంగా ఆ ఫిలింలోనే నటించా'' అనేసి నాలుక కరుచుకుందా భార్య.

**లైటు**

భారీ కట్నంతో పెళ్లి కొడుకును కొనుక్కున్న ఓ పెళ్లి కూతురు తన శోభనం నాటి రాత్రి ''ముందేది తియ్యమన్నారు, బ్రానా? లంగానా?'' అని అడిగింది మెలికలు తిరుగుతూ.


''ముందు లైటు తియ్యి'' చిరాగ్గా అన్నాడా పెళ్లి కొడుకు, ఆమె భారీ కాయాన్ని చూస్తూ.

**-తమ్మిశెట్టి భుజంగరావు**(వీరవాసరం)

ఆర్డర్ పాస్ చేశాడు.

★★★

అయిదారు సంవత్సరాలు గడిచాయి. కాని కళావతి అతనికి పాతబడలేదు. ఎప్పుడూ కొత్త అనుభవాన్నే కలగ జేస్తుంది!..కాని ఆమె మాటలు! ఆమె భావాలు! ఆమెను అర్థం చేసుకోలేని ఏదో ఔన్నత్యాన్ని అతని అంతరంగం అంగీకరి స్తోంది. కాని అతని సహజ వ్యక్తిత్వం ఒప్పుకోని వ్వడం లేదు. ''పెడసరం మాటలు. సాని కదా'' అని తీసి పారేస్తున్నాడు.




చంద్రయ్య కూతురి పెళ్ళి ఘనంగా చేశాడు. ఇంటికెళ్ళింది కళావతి. ఆమెను చూసి ఆడవాళ్ళు వినబడేటట్టే గుసగుసలా డారు. 'సానిది' అనే మాట ఎన్నోసార్లు ... ఎవ్వరూ లేకుండా చూసి చంద్రయ్య భార్య, 'ఎందుకొచ్చావ్? ఎక్కడుండే వాళ్ళక్కడే వుండడం మంచిది'' అంది. ''ఉందామని రాలేదు. అమ్మాయిని చూసి వెళతాను'' అంది.

పెళ్ళి కూతురు గదిలో వుంది. కళావతి తాను తెచ్చిన వెండి పన్నీరు బుడ్డి ఇవ్వబో యిందా అమ్మాయికి. ''వద్దు'' అందామె.

''ఫర్వాలేదు తీసుకోమ్మా. ఇది మలినమైంది కాదు. నా వృత్తిలో వచ్చిన డబ్బుతో కొంది కాదు. లేసులు కుట్టి అమ్మితే వచ్చిన డబ్బుతో కొన్నాను. మంచిదే'' అని ఆమె చేతిలో పెట్టింది.

''పాపం'' అనిపించిందా అమ్మాయికి.

తరువాత అంతమంది ఆడవాళ్ళ సమక్షం నుండీ-వేరుచేయబడ్డదానిలా, ఆ ఆడది- వెళ్ళిపోయింది పెళ్ళి చూడకుండానే-సానిది కదా కళావతి!

★★★

కళావతితో సంబంధం పడ్డ పదేళ్ళలో ఎన్నోమార్పులు-చంద్రయ్య వయస్సు పైబ డ్డది. ఆమె ఇంటికి రావడం మానలేదు. కాని తగ్గించాడు.

కొడుక్కి పెళ్ళైన మొదట్నుంచీ కూడా అత్తగారికీ కోడలికీ పడ్డం లేదు. చంద్రయ్య భార్య మంచాన పడ్డది. లేచి తన పనులు తాను చేసుకునే ఆరోగ్యం లేదామెకు. కోడలు దరిదాపుల క్కూడా రావడం లేదు. పైగా మాటల్తో సాధిస్తోంది. కూతురు ఢిల్లీలో కాపురం వుంటోంది. భర్త ఉద్యోగరీత్యా మనిషిని పెట్టారు. ఆమె కూడా విసుక్కుంటూ ఒక పన్చేసి ఒక పని చెయ్యకుండా వెళ్ళిపోతోంది. మంచాన పడ్డామెకు జీవితం గడ పడం చాలా కష్టంగా వుంది. తొందరగా జీవితం చాలించి వెళ్ళిపోవాలనిపిస్తోంది.

కళావతికీ ఇంటి పరిస్థితి తెలుసు-ఒకనాడు చూద్దామని వెళ్ళింది. ఆరోజు పనిమ నిషి రాలేదు. ఆమె బట్టలూ, పక్కబట్టలూ, మూత్రపువాసన. కళావతావిడ్ని లేవదీసి వేడినీళ్ళ గుడ్డతో వొళ్లంతా శుభ్రం చేసి, బట్టలు మార్చింది. తలదువ్వింది. పక్క బట్ట మార్చి కొత్తవి వేసింది. సాంబ్రాణి పొగ వేసింది. కంచంలో అన్నం పెట్టుకుని తినిపిం చింది. ఆవిడా ఏం మాట్లాడ్లేదు. ఈమె కూడా ఏమీ మాట్లాడ్లేదు. ఆ రాత్రి పొద్దు పోయే వరకూ అక్కడే వుండి వెళ్ళింది.

మర్నాడు ప్రొద్దుటే మళ్ళీ వచ్చింది. పనిమనిషీని, సరిగా చెయ్యదని, వేరే పని చూసుకొమ్మంది. ఆవిడ పరిచర్యంతా తానే చేసింది కళావతి.

మొదటి రెండు మూడు రోజులూ ఏమీ మాట్లాడుకోకుండానే జరిగాయి. తర్వాత ఓ పుస్తకం తీసుకుని చదివి ఆవిడకు అర్థం చెప్పేది కళావతి. తనకు తెలిసిన మేరకు ఆ అర్థంలోని పరమార్థం చెప్పేది. ఆవిడ ఒక్కోసారి వినడం మాని కళావతి వంకే చూసేది. ఒకనెల గడిచేసరికి ఆవిడలో మానవత్వం చిగురించి, పుష్పించి, పరిమళించింది!

ఒకనాడు కళావతి చెయ్యి పట్టుకుని ''భోం చేశావా అమ్మా?'' అందావిడ.

''ఇంకా లేదు. వెళ్ళి తినొస్తాను'' అంది కళావతి.

''వెళ్ళడం ఎందుకు, ఇక్కడే తిన కూడదా?..ఎందుకు తింటావులే ఇక్కడ మను షులు మలినం. మా మనసులు మలినం. ఇక్కడ తింటే నీవే మైలపడిపోతావు''

''అలా అనకండి. నన్ను క్షమించగలి గారు. మలినపడ్డ నన్ను అంతామరిచి మీ సేవ చెయ్యనిస్తున్నారు. అంతే చాలు'' అంది కళా వతి.

కోడలు వీళ్ళ దరికి రావడం లేదు. సూటీ పోటీ మాటల్తో వాళ్ళను వేధించడం లేదు. తన చాకిరీ తప్పిందనుకుంటున్నదేమో-అదో అదృష్టం! కొడుకు తల్లిని చూసీ చూడనట్లు వెళ్ళిపోతున్నాడు.

కళావతి ఆవిడకు చేసే సేవను చూసి బంధువులు 'ఇదేం చోద్యం!' అనుకున్నారు. ''సానిది ఉంచుకున్నోడి పెళ్ళానికి బండచాకిరీ చెయ్యడ మంటే గొప్ప సంగతే! కళావతికి నడిమివయస్సే. ఇంకా సంపాదించగ లదు..అయినా'' అని చెప్పుకుంటున్నారు కొందరు బుద్ధిమంతులు.

★★★

ఒక సంవత్సరం ఇలాగే గడిచింది.

చంద్రయ్య భార్యకు తానింక ఎక్కువ కాలం వుండననిపించింది. ఒకనాడు, కళా వతి లేనపుడు, భర్తను పిలిచి-

''కళావతికి కొంత డబ్బివ్వండి'' అంది.

''ఎందుకు?'' అన్నాడు.

''ఎందుకేమిటి! తనకు మాత్రమెవరున్నారు? ఏదో ఆధారం లేకపోతే ఎవరు చూస్తా రావిడ్ని'' అంది.

''దానికి మనదా బాధ్యత? నేనిచ్చేది ప్రతినెలా ఇచ్చేస్తున్నానుగా. ఇంకేం ఇవ్వాలి?'' అన్నాడు.

భర్తమీద మొదటిసారిగా అసహ్యమేసిందావిడకు. కోపంతో కళ్ళెర్ర బడ్డాయి. ''బతుకంతా రూపాయి లెక్కలేనా మీకు! అలా అయితే-కళావతి దగ్గర్నుంచి సుఖాన్ని పొందినందుకు నెలకు నూట యాభై ఇస్తున్నారు. నావలన కూడా మీరదే సుఖాన్ని పొందారు. నాక్కూడా, అలాగే, నెలకు నూటయాభై చొప్పున-మన పెళ్ళయ్యాకా ఈ ముప్ఫయ్యేళ్ళకూ లెక్కగట్టి ఇవ్వండి. మనిషికీ-మనిషికీ మధ్య మీకు తెలిసిన సంబంధం రూపాయి లెక్కల్లోనే కదా! ఆ లెక్కన నలభైవేలు పైబడి వస్తుంది నాకు. ఆ డబ్బు నేను కళావతికిచ్చుకుంటాను.'' అంది.

ఆ మాటలకు చంద్రయ్య ఖంగు తిన్నాడు. ఏమీ మాట్లాడ్లేక లేచి వెళ్ళిపోయాడు.

కళావతి వచ్చాకా ఆమె చేతికి తన మానుపెట్టె తాళం చెవి ఇచ్చి, దానిలోని చిన్న స్టీలు పెట్టె తీసుకురమ్మందావిడ. ఆ చిన్నపెట్టెలో ఆమె నగలున్నాయి. ఒక మువ్వల వడ్డాణం, పదిపేటల చంద్రహారాల గొలుసూ తీసి కళావతికిచ్చి పెట్టుకొమ్మంది. ఆవిడ ఉద్దేశాన్ని గ్రహించిందామె.

''వద్దండి. నాకేమీ అక్కర్లేదు'' అంది.

''ఎందుకక్కర్లేదు? ఈ శరీరాన్ని నమ్మగలమా చెప్పు. ఏదో ఆధారం లేకపోతే నిన్ను మాత్రమెవరు చూస్తారు?''

''ఏదోలా జరుగుతుంది. నాకు అవేవీ వొద్దు. మీ పిల్లలకిచ్చుకోండి''

''ఎవరు నా పిల్లలు? కోడలు, కూతురు, అక్కచెల్లెళ్ళు నాదరికి చేరలేదు..నీవే నా పిల్లవు, నీ వే నా చెల్లివి, నీవే నా తల్లివి! రక్త సంబంధంకంటే, స్నేహంకంటే గొప్పది డబ్బు! అందరికంటే, అన్నింటికంటే బలమైంది డబ్బు! ఆ డబ్బుకంటే గొప్పది మాన వత్వమని నీవు రుజువు చేసావు...వీటిని తీసుకో..నీవు తీసుకోకపోతే అవతల పాడేస్తానే కాని, వాళ్ళకు దక్కనివ్వను...నా తల్లివి కాదూ, తీసుకో'' అని తన ప్రక్కల్లో కూర్చుని వున్న కళావతి మెడలో హారం వేసింది. ఆమె నడుంచుట్టూ వడ్డాణం చుట్టింది.

★